# నవభూమి

హైదరాబాద్

13 మార్చి ,2025 గురువారం | పేజీలు:7

www.epaper.navabhoomi.in




# కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ ఫైర్




**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు సీఎం. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌తో ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు పోటీ పడట్లేదని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది ప్రభుత్వం, ఉపాధ్యాయులే అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించ బోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రేచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు.

ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్ధాలు మాట్లాడు తున్నారన్నారు.

'అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

# కూకట్‌పల్లిలో చైన్ స్నాచింగ్

- ఇంటి లోపలికి వెళ్లి మహిళల మెడలో నుండి పుస్తెలతాడు తెంపుకొని పరారైన దుండగుడు



**కూకట్‌పల్లి, మార్చి 12, నవభూమి ప్రతినిధి:** ఇంటి లోపలికి వెళ్లి మహిళ మెడలో నుండి ఓ దుండగుడు పుస్తెలతాడు తెంపుకొని పరారైన సంఘటన స్థానికంగా పలువురి మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. లక్షల మంది జనంతో.. నిత్యం రద్దీగా ఉండే ఏరియా అది. అందులోనూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు టెంపుల్ ఏరియా అంటే 24 గంటలూ జనం తిరుగుతూనే ఉంటారు. అలాంటి ఏరియాలో.. ఓ చైన్ స్నాచర్ దర్జాగా ఇంట్లోకి వచ్చి మరీ.. మెడలోని బంగారం గొలుసు లాక్కుని వెళ్లటం సంచలనంగా మారింది. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో.. కేపీహెచ్ బీ టెంపుల్ బస్టాప్ సమీపంలోని ఓ ఇంటి ముందు.. ఓ మహిళ ముగ్గు వేస్తుంది. ముసుగు ధరించిన ఓ కుర్రోడు, మంచి నీళ్లు కావాలంటూ ఆ మహిళను అడిగాడు. మంచినీళ్ల కోసం ఆ మహిళ ఇంట్లోకి వెళ్లగానే.. ఆమె వెనక ఆ చైన్ స్నాచర్ కూడా వెళ్లాడు. ఆ మహిళ ఇంట్లోకి వెళ్లిన వెంటనే.. వెనక నుంచి మెడలోని బంగారం మంగళసూత్రం లాక్కుని బయటకు పరిగెత్తాడు. షాక్ అయిన మహిళ పెద్దగా కేకలు వేస్తూ ఇంట్లో నుంచి వీధిలోకి పరుగులు తీసింది. అప్పటికే చైన్ స్నాచర్ అక్కడి నుండి వేగంగా పరిగెత్తుకుని పరారయ్యాడు. ఈ ఘటనతో కేపీహెచ్ బీ కాలనీ ఉలిక్కి పడింది. చైన్ స్నాచర్లకు ఇంతకు బరితెగించారా అంటూ, కాలనీ వాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన అంతా ఆ ఇంట్లోని సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేస్తున్నారు.

## 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

# బీఏసీలో నిర్ణయం



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** తెలంగాణ అసెంబ్లీ బీఏసీ సమావేశం ముగిసింది. అసెంబ్లీ పనిదినాలపై సమావేశంలో చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. ఈనెల 19న బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. రేపు (గురువారం) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 19న బడ్జెట్‌ను శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. 21న బడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారుర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో భారీ పేలుడు



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** హైదరాబాద్ నగరం పరిధిలోని ముషీరాబాద్‌లో బుధవారం రాత్రి భారీ పేలుడు సంభవించింది. స్థానికంగా ఉన్న ఓ ప్లాస్టిక్ గోదాంలో భారీ పేలుడు సంభవించడంతో ఓ కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి.

పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భోలక్‌పూర్ గుల్షన్ నగర్ కట్ని కాంట సమీపంలో ప్లాస్టిక్ గోదాం నిర్వహిస్తున్నారు. అందులో బీహార్‌కు చెందిన ఇసాక్ అహ్మద్(28) ప్లాస్టిక్ వస్తువులు పగులగొట్టి శుభ్రపరిచే పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఓ కెమికల్ డబ్బా పగులగొడుతుండగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. దీంతో ఏం జరిగిందో అర్థం కాకపోగా అందులో పని చేస్తున్న ఇసాక్ అహ్మద్ తీవ్రంగా గాయపడ్డాడు. పేలుడు ధాటికి చేతులు, ముఖం, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలేవీ..?



**కాప్రా,మార్చి12,(నవభూమి న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కమలానగర్లోని చిల్డ్రన్ పార్క్‌లో నిబంధనలకు విరుద్ధంగా చిన్నారుల ఆట వస్తువులను తొలగించి, చెట్లను నరికివేసి ఏర్పాటు చేస్తున్న అక్రమ నిర్మాణంపై పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని కాలని వాసులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్న తరుణంలో ప్రభుత్వ పార్కు స్థలాలను కాపాడాల్సిన జీహెచ్ ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరని స్థానికులు ఆరోపిస్తున్నారు.రాబోయే బావి తరాలను ఉద్దేశించినాడు చిన్నారులకు కేటాయించిన పార్క్ లు నేడు బాడ బాబుల విందు వినోదాలకు అడ్డాగా మారుతున్నాయి.పాలకుల పని తనానికి రోబోయే రోజుల్లో చిల్డ్రన్ పార్కులు కనుమరుగైన ఆశ్చర్యం లేదు. ప్రభుత్వ భూములను, పార్కు స్థలాలను కాపాడాల్సిన ప్రజా ప్రతినిదులు కాలనీలోని కొంత మంది దళారులకు(బ్రోకర్లకు) వత్తాసు పలకడం శోచనీయం. ఇప్పటి కైన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు స్పందించి కమలా నగర్ కాలని చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణం తొలగించి చిన్నారులకు అదుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని కాలని వాసులు డిమాండు చేస్తున్నారు.

## ఓల్డ్ ఆల్వాల్ కుమ్మరి బస్తీలో సమస్యలు పరిష్కరిస్తాం

### అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 12 :** 134 డివిజన్ అల్వాల్‌లో నీ కుమ్మరి బస్తీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జలమండలి అధికారులు. ముఖ్యంగా అంతర్గత రోడ్లను పూర్తి చేయాలని తాగు నీటి సరఫరా మెరుగుపరచాలని, డ్రైనేజీ వ్యవస్థలను పునరుద్ధించాలని కాల నివాసులు వారికి విన్నవించారు .వృధాగా పోతున్న నీటి సమస్యను పరిష్కరించాలని తెలియపరిచారు. కాలనీ సమస్యలు అతి తొందరలో పరిష్కరిస్తారని, మౌలిక వసతులను కల్పించుట తన ధ్యేయమని కాలనీవాసులకు తెలిపిన కార్పొరేటర్ .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్, జలమండలి శేఖర్, రాజు బస్తివాసులు పాల్గొన్నారు.

## బుద్ధారం తండాలో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన

**గార్ల, నవభూమి, మార్చి 12:** గార్ల మండలం బుద్దారం తండా లో ఐదు లక్షల రూపాయల ఈజిఎస్ నిధులతో నిర్మించ తలపెట్టిన సిమెంటు రోడ్డు కు గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# రా..రా... రమ్మంటున్న రాంపల్లి మున్సిపల్ సిబ్బంది

- నిధులను పోగేసుకుంటూ.. విధులను మరచిపోతున్న మున్సిపల్ సిబ్బంది
- అక్రమ షెడ్ నిర్మాణాలకు, అక్రమాలకు పాల్పడుతున్న వారికి స్వాగత ద్వారాలు
- నాగారం మున్సిపల్‌లో మాజీ రాజకీయ నాయకులదే మొత్తం హవా
- రాంపల్లి మెయిన్ రోడ్‌లో భారీ కమర్షియల్ షెడ్ అక్రమ నిర్మాణం జరుగుతున్న పట్టించుకోని సిబ్బంది



**నాగారం,మార్చి12,(నవభూమి న్యూస్):** రాజకీయ అండ ఉండాలే గాని.. ఎంతైనా దోచుకున్నోడికి దోచుకున్నంత.. అవునండి నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పని చూస్తే మీరు కూడా ఇదే మాట చెప్తారు. రాంపల్లి నుంచి యమ్నంపెట్ కు వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన భారీ అక్రమ కమర్షియల్ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నా అస్సలు ఎలాంటి అనుమతులు లేకున్నా అధికారులు మాత్రం అటువైపు చూడరు పట్టించుకోరు. ఎందుకంటే నాగారం మున్సిపల్ స్థానిక మాజీ రాజకీయ నాయకులతో సిబ్బంది కుమ్మక్కైపోయి అందిన కాడికి కాసులు పోగేసుకోవడమే పరిపాటియా మారిపోయింది. ఏమన్నా అంటే నామమాత్రపు నోటీసులు అందిస్తారు. మొత్తానికి కుల పిచ్చి, మత గజ్జి నందు ప్రీతి ఇవన్నీ అడ్డుపడి ఎంత వస్తే అంత దండుకునే కమిషనర్ ఉంటే ఇంకా అడ్డు అదుపు ఏముంటుంది. అందుకనే కావచ్చు నిర్మాణాలు, అక్రమ నిర్మాణాలు ఎన్ని జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు విధులకు హాజరైన వారి ఉదార స్వభావం ముందు విధినిర్వహణ ఉట్టెక్కింది.. నాగారం మున్సిపల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు షేక్ హ్యాండిస్తూ భారీగా ప్రభుత్వ ఆదాయానికి బొంద తోడుతున్నారు.. ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన ఈ అక్రమాలను పరిశీలిస్తే కోట్ల రూపాయల్లో ఉంటుంది అంటే ఔరా అని అనాల్సిందే..





ఇక దీనికి ప్రధాన కారకులు అక్రమ నిర్మాణానికి అండగా నిలిచేది స్థానిక మున్సిపల్ మాజీ ప్రజా ప్రతినిధి, కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు దాసోహం చేస్తూ వారికి ఆడిందే ఆటగా పాడిందే పాటగా పనులు చేసి పెడుతున్నారని ఆ నోట ఈ నోట స్థానికులు గుప్పుమంటున్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో ఇల్లు కట్టాలి అంటే టీఎస్ బిపాస్ అవసరమే అది కరెక్ట్ గా కట్టుకునే వాళ్ళకి. ఉన్నది గాని స్థానికంగా ఉన్న అధికారులని కాస్త చేయి తడిపితే సరిపోతుందని స్థానిక బిల్డర్లు మొత్తు కుంటున్నారు.. అక్రమ నిర్మాణాలపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విచారణ చేస్తే సుమారు 70, 75% నిర్మాణాలు అనుమతులకు విరుద్ధంగా ఉంటాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమకు నచ్చినట్టుగా అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వం రక్షణ కోసం కల్పించిన చట్టాలను సైతం తుంగల తొక్కే సి అందిన గాడికి కాసులు దండుకుంటూ నిధులు బాగానే పోగేసుకుంటున్నారు విధులను మరచిపోతున్నారు. ఇక మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు చూస్తే ఇలాంటి అధికారులు భూమి మీద ఉంటారా అనే అనుమానం రాక మానదు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ కాస్త సోయ తెచ్చుకొని తమ పరిధిలో అక్రమ నిర్మాణంపై తక్షణమే విచారణ చేపట్టి అక్రమార్కులకు కనువిప్పు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మానవాళికి ఉపయోగపడే ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

- డీఆర్డిఓ శాస్త్రవేత్త మురళీ మోహన్ గాదె
- సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో “సిద్ధహస్త 2కె25”




**ఇబ్రహీంపట్నం, మార్చి 12 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులు మానవళి మనుగడకు ఉపయోగపడే ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని డీఆర్డిఓ శాస్త్రవేత్త మురళీ మోహన్ గాదె పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని వినోభనగర్ లో ఉన్న సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో “సిద్దహస్త 2కె25” పేరిట సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కొత్త సాంకేతికతలను అనుసరిస్తూ, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. భావితరాలకు ఉపయోగపడే అంశాలపై పరిశోధనలు చేసి సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి శేఖర్ బాబు మాట్లాడుతూ సాంకేతిక





రంగంలో నూతన ఆవిష్కరణలు పరిశీలిస్తూ , ఐటి నుండి కృత్రిమ మేధస్సు , గ్రీన్ ఎనర్జీ వంటి ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రస్తుతం ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ జి భగత్ మాట్లాడుతూ సాంకేతిక సదస్సు వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేధస్సును ఇస్తాయని చెప్పారు. సాంకేతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ముందుగా విద్యార్థులు పలు సాంకేతిక క్విజ్, కోడ్ డీబగ్గింగ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పోస్టర్, పేపర్ ప్రెజెంటేషన్ వంటి సాంకేతిక కార్యక్రమాలు చేపట్టారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం లో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ అంశాలపై పోస్టర్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. సాంకేతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు, డైరెక్టర్ జి భగత్, సదస్సు కన్వీనర్ డా వెంకటేశం మారగొని, డా లక్ష్మీదేవి, ప్రొఫెసర్ నర్సింహ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు






## శ్రీ గణపతి దేవాలయంలో నూతన గజ స్థంభం ప్రతిష్టాపన





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి ,మార్చ్ 12 :** శ్రీ విద్యా గణపతి దేవస్థానం కిష్టమ్మ ఎన్క్లేవ్ ఎదురుగా రంగ ధామ నగర్ అల్వాల్ లో శ్రీశ్రీశ్రీ వాసుదేవానంద భారతి మహాస్వామి కరకమలముల చే ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో జరిగాయి. శ్రీ విద్యా గణపతి శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి, నవగ్రహ దేవత మూర్తులు మరియు ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. పావని శివకుమార్ ఆచార్యతంలో హోమాలు, ప్రాణ ప్రతిష్ట ,మహా పూర్ణాహుతి సంప్రోక్షణ తదనంతరం, అన్న ప్రసాద వితరణ చేశారు. స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొన్నారు, దేవస్థానం కమిటీ మెంబర్లు, ప్రెసిడెంట్ లక్ష్మయ్య జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి రాంబాబు ,రాములు అజయ్, రామచంద్ర రావు, బాలకృష్ణ సందీప్, మోహన్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా శ్వేత బాధ్యతలు స్వీకరణ



**అల్వాల్, నవభూమి ప్రతినిధి ,మార్చ్ 12 :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్వాల్‌లో పదవీ బాధ్యతలు తీసుకున్న డాక్టర్ శ్వేత. డిప్యూటేషన్ మీద షామీర్పేట్ ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించి ఆమె అల్వాల్ ప్రాథమిక కేంద్రంలో పూర్తి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ శ్వేత డాక్టర్ యాకేందర్ రెడ్డి ఆహ్వానించి బాధ్యతలు అప్పగించారు అరకొరగా ఉన్న సిబ్బంది ఈమె రాకతో ఆరోగ్య కేంద్రం అన్ని విధాల సౌకర్యాలు కల్పించవచ్చని తెలియపరిచారు

## త్వరలో మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు

**మేడ్చల్ (నవభూమి బ్యూరో),:** త్వరలో మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పలువురు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు తెలిపారు. జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యత నమోదు తో పాటు కార్యాలయం ఏర్పాటు విషయమై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టు యూనియన్లకు అతీతంగా స్వతంత్రంగా ఏర్పాటు చేసుకుంటున్న ప్రెస్ క్లబ్ లో సభ్యులు కాదలచిన వివిధ దిన పత్రికల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కింది నెంబర్లలో సంప్రదించవచ్చు. త్వరలో సమావేశం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని తేదీని ప్రకటిస్తామని వారు తెలిపారు. మిగిలిన వివరాలకు మెరుగు చంద్రమోహన్ 99511 37595, బెలిదే అశోక్ గుప్తా 97002 81599లలో సంప్రదించవచ్చు న్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం

- టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ
- రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో మంత్రికి వినతి పత్రం
- జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళిన విరాహత్
- త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని మంత్రి హామీ





**కూకట్‌పల్లి, మార్చి 12, (నవభూమి ప్రతినిధి) :** రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహా హామీ ఇచ్చారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్‌లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్‌తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి12:** అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని రిసోర్స్ పర్సన్స్ లకు డ్రెస్ కోడ్ దుస్తులను డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణిలతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్పీలకు దుస్తులు అందజేశారు. సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఆర్థిక స్వావలంబన సాధించి పురుషులతో సమానంగా పోటీ పడాలన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి పెళ్లి అయ్యి మళ్ళీ శిశువుకు జన్మనిచ్చే వరకు ప్రతి దశలో అమ్మ వలె, అన్న వలె, మేనమామ వలె ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు



**కుత్బుల్లాపూర్ - మార్చి 12:(నవభూమి ప్రతినిధి)** సంఘ సేవకులు స్వర్గీయ డాక్టర్ భూషణ్ రావు జయంతి సందర్భంగా వారి సతీమణి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్ హెడమాస్టర్ మండల విద్యాధికారి జె. జెమిని కుమారి వారి కుమార్తెలు సందీప్తి, ఎలిజబెత్ వారి కుమారుడు అభిషిక్త్ లు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేశారు. ఎగ్జామ్స్ పాడ్, ఎరేజర్, షార్పెనర్, రెండు పెన్నులు, హాల్ టికెట్ కవర్ తొంబై మంది విద్యార్థులకు అందజేశారు.సమాజానికి తిరిగి మనం సేవ చేయాలి, మనవసేవే మాధవ సేవ అని నమ్మిన భూషణ్ రావు ఆశయం మేరకు ఇలాంటి సేవ కార్యక్రమం చెప్పట్టామని జెమిని కుమారి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం కృషి చేస్తున్న హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ వారి బృందాన్ని అభినందిచారు. కార్యక్రమంలో ఏం ఎల్ లో రమేష్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, కోశాధికారి మైసా దేవి, సభ్యులు సాజిత్, ఉపాధ్యాయులు తిరుపతి, శ్రీశైలం, రాజామణి, నాగమణి ,జ్యోతి, జగదీష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగారం పిస్తా హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**నాగార్,మార్చి12,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలోని నూతన అంగులతో పిస్తా హౌస్ ను ప్రారంభించిన మేడ్చల్ శాసన సభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు వివిధ పార్టీల అధ్యక్షులు, మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

### అసెంబ్లీలో ప్రస్తావించాలని ఉద్యమకారుల వినతి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మార్చ్ 12 :** తెలంగాణ ఉద్యమకారుల హామీల అమలు విషయములో అసెంబ్లీలో ప్రస్తావించాలని మల్కాజ్గిరి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పుట్నాల కృష్ణ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ను అందజేశారు బుధవారం బోయిన్పల్లి లోని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో ఉద్యమకారులతో కలిసి మెమోరాండం సమర్పించారు ఈ కార్యక్రమంలో మురుగేష్ ఢిల్లీ పరమేష్ మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, డోలి సుధీర్ వెంకన్న సంతోష్ ఉద్యమకారులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కృషి చేస్తా : కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - మార్చి12: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో పాటు పాల్గొన్నారు



## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

# యాప్రాల్ విభాగానికి నూతన కమిటీ ఏర్పాటు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 12 :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం యాప్రాల్ కమిటీ బ్రాంచ్ కి నూతన కమిటీ ని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు .దళిత రత్న ఎర్రోళ్ల నర్సింగ్ రావు అధ్యక్షతన నూతన స్టీరింగ్ కమిటీ నియమించినట్లు చెప్పారు . ఈ కొత్త కమిటీకి ఎర్రోళ్ల పెంటయ్య చైర్మన్ గాను, ఏపీ బాబు వైస్ చైర్మన్గా, మరియు కమిటీ సభ్యులుగా బుర్కా కృష్ణ, చిర్ర రాజలింగం, ఆర్ దయానంద్, వై పి నరసింహ,ఆలూరి రామచందర్, ఎం యాదగిరి, డివై కృష్ణ ,ఎండి హనుమంతరావు, వై నర్సింగ్ రావు గారు ఎన్నుకోబడినారు. ప్రస్తుతం ఏర్పాటైన కమిటీ రెండు సంవత్సరాల కాల పరిమితి వరకు పనిచేస్తుందని చెప్పారు .నూతన స్టీరింగ్ కమిటీ అంబేద్కర్ ఆశయాలను , ఆలోచన విధానాన్ని సామాజిక సమన్యాయము పాటించుటలో అమలుపరచుటలో సంఘాన్ని సరి అయిన మార్గంలో నడిపించుటకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ, సంఘ కార్యవర్గాన్ని సంఘ విధివిధానాలు నియామకాలు,రూపొందించుట, సంఘములో లోటు పాట్లు సరి దిద్దుట సంఘములో జరిగే పరిణామాలు, ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవడానికి దిశా నిర్దేశం చేస్తుంది మరియు ఉప కమిటీలు, కార్యవర్గ ఎన్నికలు, జరిపించుట ముఖ్య విధులు నిర్వహిస్తుంది ఈ స్టీరింగ్ కమిటీ రెండు సంవత్సరములు పరిమిత కాలములో ఉంటుంది

# ప్రజల ఆరోగ్యం పట్ల సరైన సూచనలు సలహాలు ఇవ్వాలి

■ అల్వాల్ మున్సిపల్ పీఓ మదన్మోహన్






**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 12:** అల్వాల్ లోని రాజీవ్ వీకర్ సెక్షన్ లో జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వెల్నెస్ సెంటర్లో బుధవారం వార్షికోత్సవ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ పిఓ మదన్మోహన్ హాజరైనారు ఈ సెంటర్లో బీపీ షుగర్ థైరాయిడ్ వంటి రుగ్మతల నుండి ఉపశమనం పొందచ్చని ఆహార నియమాల వల్ల బరువు తగ్గడం ఆరోగ్యంగా ఉండడం జీవన విధానం వలన ఎందరికో జీవితాల మీద ఉపయోగపడుతుందని తెలియపరిచారు ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ అర్బన్ లైఫ్ ను ఆస్వాదించాలని పేర్కొన్నారు తదనంతరం బ్రమరాంబిక మల్లికార్జున మహిళా మండలి వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు మహిళలను శాలువలతో సత్కరించారు ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో జ్యోతి యాదవ్ శారద మంజుల నీతా గ్లోరీ షీలా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి,

# శ్రీ దక్షిణామూర్తి వార్ల దివ్య విగ్రహ ప్రతిష్ఠాపన

■ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్





**కూకట్ పల్లి, మార్చి 12, (నవభూమి ప్రతినిధి) :** కెపిహెచ్ బీ కాలనీ ఆరో ఫేస్ లో వెలసిన శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దక్షిణామూర్తి వార్ల దివ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అఖిల భారత హనుమద్దీక్ష పీఠాధిపతులు దుర్గాప్రసాద్ వారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్వామి వారిని దర్శించుకుని హెూమం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, అప్పారావు, శివ చౌదరి, నలినికాంత్, రమణ, రజిత ,సంధ్య తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం

- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్
- కంటోన్మెంట్ ప్రాంతంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలి
- మిలిటరీ స్థలాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
- నామినేటెడ్ సభ్యురాలుగా భాను కా నర్మద ప్రమాణ స్వీకారం











**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, మార్చి 12 :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు . సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ కు సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా నియమితులైన భానుకా నర్మదా మల్లికార్జున్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. అంతకుముందు బోయిన్పల్లి నుండి కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయం వరకు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 సంవత్సరాలు పైచిలుకు గా కంటోన్మెంట్ ప్రాంతవాసులు కంటోన్మెంట్ నిబంధనలతో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. భాను కా నర్మద మల్లికార్జున్ కు సివిల్ నామినేటర్ సభ్యురాలుగా మహిళకు అవకాశం కల్పించమని ఆమె కూడా గతంలో బోర్డు సభ్యురాలుగా ఫైనాన్స్ కమిటీ సభ్యురాలుగా కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ గా పని చేసిన అనుభవం ఉందని వివరించారు. భానుకా నర్మదా మల్లికార్జున్ కుటుంబం కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని కొనియాడారు. కంటోన్మెంట్ ప్రాంత విలీనం ఎన్నికల పైన కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని చెప్పారు. అనంతరం కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో జరిగిన కంటోన్మెంట్ బోర్డ్ పాలకమండలి సాధారణ సమావేశానికి మిలిటరీ అధికారి తెలంగాణ ఆంధ్ర సబేరియ కమాండ ర్ కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షులు సంజేశ్వర్ అధ్యక్షత వహించగా కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ నాయక్, డిప్యూటీ అధికారి పల్లవి విజయ వంశీ కుమార్ , డిప్యూటీ సీఈవో విజయ కుమార్ నాయర్ , కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు . కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ డి నాయక్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా నియమితులైన బానుకా నర్మదా మల్లికార్జున్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశం చర్చల్లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శాసనసభ్యులు, ఎంపీ సభ్యుల కోటాలో సుమారు 585 బోర్వెల్ వేయడం జరిగిందని కానీ ప్రస్తుతం నీటి సరఫరా నిర్వహణ కోసం ప్రతినెల కంటోన్మెంట్ బోర్డ్ విద్యుత్ బిల్లులకు గాను 60 లక్షల రూపాయలు వెచ్చిస్తుందని కంటోన్మెంట్ కు భారమవుతుందని ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ నాయక్ వివరించారు. దీనికి సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయించే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు. జిహెచ్ఎంసి పరిధిలో వేసిన బోరు వెళ్ళకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే బిల్లులు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు.

దీనికి స్పందించిన శాసనసభ్యులు శ్రీ గణేష్ ప్రస్తుతం వేసవిలో నీటి యద్దడు రాకుండా చర్యలు తీసుకోవాలని ఇదే అంశాన్ని తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు . ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన సర్వే శుభ కాయలు 900 కోట్ల రూపాయలు విడుదల చేయించి అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు. పూర్తి గా నిధులు కాకపోయినా మొదటి విడతలో 100 కోట్ల రూపాయలను విడుదల చేయించే ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు . దీనికి స్పందించిన కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ డి నాయక్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సర్వీసు చార్జీల బకాయల దృశ్య కేంద్ర రక్షణ శాఖ అధ్యయనం చేయడానికి కమిటీని వేసిందని కమిటీ యొక్క సూచనలు తర్వాతనే సంబంధిత నిధులు విడుదల అయ్యే అవకాశం ఉందని చెప్పారు. కంటోన్మెంట్లో ఆర్మీ ప్రాంతం నుండి రావలసిన బకాయిల నుండి 4.50 కోట్ల నిధులు విడుదలైనాయని వివరించారు . కేంద్ర ప్రభుత్వం ఒక వైపు స్వచ్ఛభారత్ , స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను రూపొందిస్తుందని కానీ కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతంలో మిలటరీ స్థలాల్లో నివాసం ఉంటున్నారని నెపంతో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని శాసనసభ్యులు శ్రీ గణేష్ ఆందోళన వ్యక్తం చేశారు . ముఖ్యంగా 108 బజార్



, సాయిబాబా హాట్స్, చిన్న కమేల ప్రాంతవాసులు మరుగుదొడ్డి సౌకర్యం లేక మహిళలు ప్రతి రోజు ఇబ్బంది పడుతున్నారని ఆయన బోర్డు దృష్టికి తీసుకువచ్చారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇస్తున్నాయని ఉన్నవారికి సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నామని ఆయన చెప్పారు. ఈ అంశాన్ని తక్షణమే పరిశీలిస్తామని అవసరాల మేరకు తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని బోర్డు అధ్యక్షులు సంజేశ్వర్ హామీ ఇచ్చారు . రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్లం డెవలప్మెంట్ ఫండ్ క్రింద మురికివాడలో అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అట్లాంటివే కంటోన్మెంట్ లో కూడా చేపట్టడానికి నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయించాలని కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ నాయక్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను కోరారు . కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో మురికివాడలో చేపట్టిన పనుల పైన ఇప్పటికే తాను మెమొరాండం సమర్పించానని పనులకు సంబంధించిన అంశాలు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో

ఉన్నాయని వాటిని మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు . కంటోన్మెంట్ వివిధ కాలనీలో చేపట్టవలసిన బీడీ రోడ్ల పనులకు బోర్డు సంబంధించిన టెండర్లకు కు, మిలిటరీ పారిశుద్ధ్య పనులు నిర్వహించడానికి టెండర్ ఆహ్వానించడానికి అనుమతించింది.

బోయిన్పల్లి లో నేతాజీ నగర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనానికి సంబంధించిన ఖాళీ స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మించాలని , కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ , ఇతర నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారని , మరికొందరు అదే స్థలంలో సరస్వతి శిశు మందిర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కూడా సరస్వతి శిశు మందిర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారని ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ నాయక్ తెలిపారు .

**వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్**

రాబోయే వేసవి కాలంలో కంటోన్మెంట్ ప్రాంతంలో నీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ కోరారు . బోర్డు సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . పేదల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అలసత్వం పాటించరాదని వారి పక్షాన నిలిచి మౌలిక సదుపాయాలు కల్పనకు



తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అంచలంచెలుగా వాటి ని పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు

**కంటోన్మెంట్ అభివృద్ధికి అందరూ సహకరించాలి**

**బోర్డు సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్**

వేసవి కాలంలో ప్రజలకు నీటి ఇబ్బంది రాకుండా చూడాలని నూతనంగా సివిల్ డామినేట్ సభ్యురాలుగా బాధ్యతలు స్వీకరించిన భానుగా నర్మదా మల్లికార్జున్ కోరారు. అభివృద్ధి పనులకు అధికారులు ప్రజలు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతంలో ప్రజా సమస్యల పైన తమకు అవగాహన ఉందని అతి ప్రాధాన్యమైన పనులకు వెంటనే పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు . సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా తమకు అవకాశం కల్పించిన బిజెపి అగ్ర నాయకులకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .

సివిల్ నామినేటెడ్ సభ్యురాలుగా అవకాశం కలిపించిన అగ్ర నాయకు కార్యకర్తలకు కృతజ్ఞతలు భానుప నర్మదా మల్లికార్జున్ కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతంలో పూర్తిగా బిజెపి జెండాలో కార్యకర్తలతో నిండిపోయింది. సివిల్ నామినేటెడ్ సభ్యుడిగా ఉన్న జై రామకృష్ణ స్థానంలో భానుక నర్మదా మల్లికార్జున్ ఎంపిక కోవడంతో కార్యకర్తలు నాయకుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. వార్డుల వారీగా నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీలో పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ ఎర్ర పోచమ్మ ఆలయం ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, మార్చి 12, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎర్ర పోచమ్మ ఆలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణ రాజపుత్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్‌తో పాటు పలువురు నేతలు





**కూకట్‌పల్లి, మార్చి 12, (నవభూమి ప్రతినిధి) :** బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ రాజపుత్ జన్మదిన వేడుకలు బుధవారం కూకట్ పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మీడియా కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, సంజీవ, మైకల్, నాగరాజు, ప్రకాష్, మొయిజుద్దీన్, నరసింహ, అరుణ్, బాలరాజు, సుధా, రమాదేవి, జోజమ్మ, భరతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం, వంట సామాగ్రి వితరణ

**ములకలపల్లి మార్చి 12 నవభూమి:** మండల పరిధిలో రింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోండ్రు వెంకటరమణ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె దశదినకర్మలకు గాను పత్రిక విలేకరి, ఆదివాసీ సంఘం నాయకుడు గద్దం ఉదయ్ హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి, కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయిలు విలువచేసే 25 కేజీల బియ్యం, వంట సామాగ్రిని బుధవారం అందజేశారు.

## లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో

# ఘనంగా లోటస్ థింక్‌రూమ్ డే

**హైదరాబాద్, మార్చి 12, 2025 (నవభూమి న్యూస్):** – లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో నేడు లోటస్ థింక్‌రూమ్ డే ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా జరిపారు. 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు, తెలంగాణ స్టేట్ గ్రీన్ అంబాసడర్, ట్రస్మా స్టేట్ అడ్వైజర్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్ మెంబర్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అడ్వైజర్, విద్యా రత్న లయన్ డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి హాజరై, ఈ కార్యక్రమానికి మరింత విశిష్టతను చేకూర్చారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి సుమన్ టీవీ మేనేజర్ మిస్టర్ శ్రవణ్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

లోటస్ థింక్‌రూమ్ డే విద్యార్థులలోని సృజనాత్మకతను, సామాజిక సమస్యలపై అవగాహనను, ప్రాజెక్టులను ప్రదర్శించే వేదికగా నిలిచింది. విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని, తమ ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను ప్రదర్శించారు.

**శిశు విద్యా ప్రాధాన్యత, బాలిక విద్యపై అవగాహన**

ఈ కార్యక్రమంలో ముఖ్యమైన ఆకర్షణ శిశు విద్య దేశ అభివృద్ధి కోసం బాలిక విద్యా అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం. ఈ నాటకంలో విద్యార్థులు బాలిక విద్య ప్రాముఖ్యతను చక్కగా ప్రదర్శించారు. విమానయాన, ఇంజనీరింగ్, వైద్యం, డిజైన్ లాంటి విభాగాల్లో మహిళలు సాధిస్తున్న ప్రగతిని హైలైట్ చేశారు. బాలికల విద్యతో దేశ అభివృద్ధికి సంకేతమని విద్యార్థులు తెలియజేశారు.

**ప్రస్తుత సమాజ సమస్యలపై చర్చ**

విద్యార్థులు సమాజంలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలపై చర్చించి తమ అవగాహనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా:

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం దాని ప్రభావంపై విద్యార్థులు చర్చించారు.

కుల వివక్ష: సమానత్వం సామాజిక సమగ్రత అవసరాన్ని విద్యార్థులు నొక్కి చెప్పారు.

**విజ్ఞాన శాస్త్రం సాంకేతికత:** శాస్త్ర సాంకేతికత ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు వివరించారు.

**మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలు:** మొబైల్ వినియోగంతో ఏర్పడుతున్న సమస్యలు మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

**మతపరమైన,సాంస్కృతిక అవగాహన:** రామసేతు, అయోధ్య, శబరిమల, ద్వారక వంటి ప్రముఖ స్థలాల ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించారు.

**పర్యావరణ పరిరక్షణ మాతృభూమి విలువ**

పర్యావరణ పరిరక్షణ ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు వాయు, నీరు, భూసంఖ్య వంటి పలు రకాల కాలుష్యాలపై చర్చించి, వాటికి పరిష్కార మార్గాలను సూచించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు చూపిన అవగాహన ప్రశంసనీయం.

**పర్యావరణ పరిరక్షణలో నాయకత్వం గౌరవనీయ అధ్యక్షుల ప్రేరణ**

విద్యార్థులు తమ అభిమాన అధ్యక్షులు డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డిని సత్కరించి, పర్యావరణ పరిరక్షణకు ఆయన అందించిన విశేష సేవలను గుర్తుచేశారు. హరిత హారం కార్యక్రమంలో ఆయన ముఖ్యపాత్ర పోషించి, తెలంగాణలో హరిత కవచాన్ని 24% నుండి 33% కి పెంచే దిశగా కృషి చేస్తున్న విషయం విద్యార్థులు తెలియజేశారు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనడం ద్వారా విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తోంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

**భవిష్యత్తు బాధ్యత గల ప్రపంచ పౌరులుగా విద్యార్థులను ప్రేరేపించడం**

విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు మరియు ప్రదర్శనలు వారిలోని ఆలోచనా విధానాన్ని, సమస్యలపై పరిష్కారాలను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సమాజ పట్ల బాధ్యత చైతన్యం పెంపొందింది.



**నైపుణ్యాధారిత విద్య సమాజ సేవా దృక్పథం**

లోటస్ థింక్‌రూమ్ డే ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు సామాజిక బాధ్యతను అలవరచడం జరిగింది. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులను సృజనాత్మకత, సామాజిక చైతన్యంతో భవిష్యత్తుకు సిద్ధం చేస్తోంది. విద్యార్థుల ప్రతిభను చూసిన తల్లిదండ్రులు, అతిథులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముందు వరుసలో నిలుస్తూ, సమాజంలో పోషిస్తున్న పాత్రను ఇది స్పష్టంగా తెలియజేస్తోంది. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యార్థులను శక్తివంతంగా తీర్చిదిద్దుతూ, నాయకత్వాన్ని ప్రేరేపిస్తున్నారు.









# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల



**మేడ్చల్– మార్చి 12:(నవభూమి ప్రతినిధి)–** అల్వాల్ సైనిక్పురి ప్రాంతంలో. జగదీష్ గుప్తా. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి. పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి. ఆరే శ్యామల రాష్ట్ర అధికార ప్రతినిధి.. కేక్ కట్ చేయించి. అభిమానులకు కార్యకర్తలకు. శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు. త్వరలోనే శుభవార్త వింటారని. కార్యకర్తల కోరిక మేరకు. మాజీ ముఖ్యమంత్రివర్యులు. జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి. రాష్ట్రంలో కమిటీ ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాతాల గోపాల్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. వైయస్సార్ సిపి నాయకులు. పాల్గొనడం జరిగింది

# స్వరాష్ట్ర సాధకులు కేసీఆర్‌కు స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ విప్: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మార్చి 12:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీకి విచ్చేసిన బిఆర్ఎస్ అధినేత, శాసనసభ పక్ష నేత, పెద్దలు కెసిఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు

# మల్లంపేట్లో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



**కుత్బుల్లాపూర్ - మార్చి 12:(నవభూమి ప్రతినిధి)** మల్లంపేటలో మంగళవారం అర్ధరాత్రి తర్వాత గంటలు దాటిన తర్వాత బౌద్రాయిచాకలి మల్లయ్య ఇంటి మూలమలుపు దగ్గర ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది ఆ రోడ్డు ప్రమాద దృశ్యాలు ఇందులో పెడుతున్నాను, ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ సహకరించి ఆ రోడ్డు బాగు చేసే కార్యక్రమానికి నడుము బిగించాలని, అలాగే ఆర్ అండ్ హెచ్ ఎండిఎ చ్అ ఎం డిఎధికారులు వాటర్ వర్క్స్ వర్క్స్, డ్రైనేజీ ఎలక్ట్రిసిటీ శాఖల మధ్య సమన్వయపరిచి అధికారులుతో మాట్లాడి స్తంభాలను పక్కకు జరిపించాలని మనవి చేస్తూ, ఇప్పటికి ఇలాంటి యాక్సిడెంట్లు నాలుగు జరిగిన లా అండ్ ఆర్డర్ పోలీసు" వారు గాని, అటు ట్రాఫిక్ పోలీసు అధికారులు కానీ,గ్రామస్తులు గాని, చూసి చూడనట్టు పోతున్నారు దయచేసి ఇప్పటికైనా ఊర్లో నుండి రోడ్డు బాగు చేయించి, ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసు భారీ వాహనాలను వన్ వే. దారి మళ్లించారు. సమాచారం అందుకున్న దుండిగల్ యువకుని మృతదేహాన్ని మార్చరీకి తరలించారు. ఈ కేసును దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# ఎన్ఎస్‌యు రాష్ట్ర కార్యదర్శిగా రాకేష్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్ - మార్చి 12:(నవభూమి ప్రతినిధి)** చింతల్ రాకేష్ ముదిరాజ్ ఎన్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్న శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్ఎస్ యుఐఅధ్యక్షులు గొంగుల నవీన్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐవైసి జనరల్ సెక్రటరీ దొర అరుణ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్ఎస్ యుఐ పాధ్యక్షులు వర్ధన్ పాల్గొన్నారు



# జీడిమెట్ల లక్ష్మీగంగ ఎంక్లేవ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**కుత్బుల్లాపూర్ - మార్చి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం లోని జీడిమెట్ల డివిజన్ పరిధి లక్ష్మి గంగా ఎంక్లేవ్ లో కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందిపడుతున్నామనితెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యల యొక్కవివరాలను అడిగితెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్రెడ్డి, కె.హరిదాస్,కె.సతీష్,కె.కృష్ణ,కె.శ్రీనివాస్,రమణారెడ్డి,వేణుగోపాల్,ఏ.వి.ఎర్రెడ్డి, ఉస్సేన్,వెంకట్,రోసెన్,రాయిడు,రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచలోహ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవ మహెూత్సవ

**కుత్బుల్లాపూర్ - మార్చి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో పంచలోహ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవ మహెూత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, చంద్రమౌళి, శ్రీకాంత్, బాలరాజు, నారాయణ, రాములు గౌడ్, నరేందర్ రెడ్డి,కొటేశ్వర్ రావు,పి.శ్రీనివాస్,సాయిలు,కృష్ణ రావు,మాధవ రెడ్డి, సుధాకర్, మహేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు







# ఆకృతి కన్స్ట్రక్షన్ పై చట్టపరంగా చర్యలు తీసుకోమని హైకోర్టు ఉత్తర్వులు





**కుత్బుల్లాపూర్ - మార్చి 12: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి నందు ఏ నెంబర్ 453 ఆకృతి కన్స్ట్రక్షన్ నిర్మాణం అనుమతులు తీసుకున్నప్పుడు అప్రోచ్ రోడ్ ప్రభుత్వ భూమి454 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని మరియు తూము ఆక్రమణ పై మొదట్లో నుండి మా పోరాటం చేసినా కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో చర్యలు తీసుకోకుండా అడ్డుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అప్రోచ్ రోడ్డు కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించమని బిల్డర్ అడగడంతో ప్రభుత్వ అధికారులు వారికి అనుకూలంగా రిపోర్ట్ రాయడంపై హైకోర్టుని ఆశ్రయించి, కేసు వేయగాWP 6783/2025 ఖ హైకోర్టు తీర్పునిస్తూ మా ఫిర్యాదు మేరకు నాలుగు వారాల్లో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ బాచుపల్లి ఎమ్మార్వో కి ఉత్తర్వులు ఇస్తు, అవసరమైతే పిటిషనర్ హైడ్రాను సంప్రదించి ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకునే వెసులుబాటును కల్పిస్తూ తీర్పు ఇవ్వడం ద్వారా ఇప్పటికైనా బిఆర్బియూస్ పార్టీ అధ్యక్షుడు చెందినఆకృతి కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్ లేదని ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమ అనుమతులు నిర్మాణం పై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరడమే కాకుండా ఒకవేళ అధికారులు నాలుగు వారాల్లో చర్యలు తీసుకోకుంటే మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని పేర్కొన్నారు

# జగద్గిరిగుట్ట శివాలయ శుద్ధి కార్యక్రమంలో మాధవరం కాంతారావు



**కూకట్‌పల్లి, మార్చ్ 12, నవభూమి ప్రతినిధి:** కుత్బుల్లాపూర్ పరిధిలోని గాంధీ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం తెల్లవారు జామున దుండుగులు పాదరక్షలతో ఆలయంలోకి ప్రవేశించి, స్వామి వారి ఆభరణాలను దొంగిలించిన అంశంపై భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మాధవరం కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు, పాదరక్షలతో ఆలయంలోకి ప్రవేశించడం హిందువుల మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నమేనని ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టారు, అనంతరం భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డితో కలిసి శివాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ భద్రతా చర్యల్లో భాగంగా చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ నిరంకుశ పాలనలో హిందూ దేవాలయాలకు, హిందువులకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా హిందువులు సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు, మొన్న సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, నేడు జగద్గిరిగుట్ట శివాలయ సంఘటన, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలని, ఇలాంటి దాడుల విషయంలో రాష్ట్రం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే యావన్మంది హిందువుల ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంతారావు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు నందన్ దివాకర్, పద్మయ్య, శ్రీనివాస్ గౌడ్, శంకర్ రెడ్డి, వేణు, గోపాల్ పలువురు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.